


# నిబంధనల అతిక్రమణ.. వెస్టిండీస్‌కు షాకిచ్చిన ఐసీసీ



మే 29న ఇంగ్లండ్‌తో వన్డే మ్యాచ్‌లో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న వెస్టిండీస్ జట్టుకు ఐసీసీ భారీ షాకిచ్చింది. ఐసీసీ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో ఆర్టికల్ 2.22 నిబంధనను ఉల్లంఘించినందుకు గానూ ఆ జట్టు ఆటగాళ్లకు జరిమానా విధించింది. ఆర్టికల్ 2.22 నిబంధన ఉల్లంఘణ స్లో ఓవర్ రేట్ పరిధిలోకి వస్తుంది. ఆ మ్యాచ్‌లో విండీస్ అదనపు సమయం ముగిసినా తమ కోటా ఓవర్లు (50) పూర్తి చేయలేకపోయింది. ఓ ఓవర్ వెనకపడింది. దీంతో ఐసీసీ మ్యాచ్ రిఫరీ జెఫ్ క్రో విండీస్ జట్టులోని ఆటగాళ్లందరికీ ఐదు శాతం మ్యాచ్ ఫీజ్‌ను జరిమానాగా విధించాడు. ఈ జరిమానాను విండీస్ జట్టు సభ్యులు సవాలు చేయకుండా స్వీకరించారు.

సాధారణంగా నిర్ణీత సమయంలోగా కోటా ఓవర్లు పూర్తి చేయలేకపోతే ఓవర్‌కు ఐదు శాతం మ్యాచ్ ఫీజ్‌ను జరిమానాగా విధిస్తారు. ఇదిలా ఉంటే, మూడు వన్డేలు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం? ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న వెస్టిండీస్ జట్టు మే 29న తొలి వన్డే ఆడింది. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ 238 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల రికార్డు స్కోర్ చేసింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ (60), జో రూట్ (57), హ్యారీ బ్రూక్ (58), జేకబ్ బేతెల్ (82) అర్ధ సెంచరీలతో చెలరేగగా.. జేమీ స్మిత్ (37), జోస్ బట్లర్ (37), విల్ జాక్స్ (39) ఓ మోస్తరు స్కోర్లతో రాణించారు. విండీస్ బౌలర్లలో జేడెన్ సీల్స్ 4, అల్జరీ జోసఫ్, జస్టిన్ గ్రీవ్స్ తలో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్.. ఇంగ్లండ్ బౌలర్లు మూకుమ్మడిగా చెలరేగడంతో 26.2 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌటైంది. సాకిబ్ మహమూద్, జేమీ ఓవర్టన్ తలో 3, ఆదిల్ రషీద్ 2, బ్రైడన్ కార్స్, జేకబ్ బేతెల్ తలో వికెట్ పడగొట్టారు. విండీస్ ఇన్నింగ్స్‌లో 11వ నంబర్ ఆటగాడు జేడెన్ సీల్స్ (29 నాటౌట్) టాప్ స్కోరర్‌గా కాగా.. షాయ్ హోప్ (25), కీసీ కార్టీ (22) 20కి పైగా పరుగులు చేశారు. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఇవాళ (జూన్ 1) రెండో వన్డే జరుగుతుంది.

# తొలి మ్యాచ్‌లోనే ఇరగదీసిన సీఎస్‌కే చిచ్చరపిడుగు బ్రెవిస్





సీఎస్‌కే చిచ్చరపిడుగు డెవాల్డ్ బ్రెవిస్ ఇంగ్లండ్ టీ20 లీగ్‌లో (వైటాలిటి టీ20 బ్లాస్ట్ 2025) తన తొలి మ్యాచ్‌లోనే ఇరగదీశాడు. ఈ లీగ్‌లో హ్యాంప్‌షైర్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న బ్రెవిస్.. ఎసెక్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర అర్ధ శతకంతో విరుచుకుపడ్డాడు. 32 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో 68 పరుగులు చేశాడు. బ్రెవిస్‌తో పాటు టాబీ ఆల్బర్ట్ (54), జేమ్స్ విన్స్ (62) కూడా మెరుపు అర్ధ శతకాలతో చెలరేగడంతో హ్యాంప్‌షైర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 230 పరుగుల భారీ స్కోర్ చేసింది. హ్యాంప్‌షైర్ ఇన్నింగ్స్‌లో హెూవెల్ 11, జేమ్స్ ఫుల్లర్ 4, వెథర్లీ 3, టామ్ ప్రెస్ట్ 3 పరుగులకు ఔట్ కాగా.. లియామ్ డాసన్ 19, వుడ్ 1 పరుగుతో అజేయంగా నిలిచారు. ఎసెక్స్ బౌలర్లలో మహ్మద్ ఆమిర్, వాల్టర్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. సామ్ కుక్, హార్మర్, క్రిచ్లే తలో వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఎసెక్స్ ఏమాత్రం పోరాడకుండానే చేతులెత్తేసింది. డాసన్ (4-0-26-4), స్టార్ కర్రి (2.2-0-20-2) చెలరేగడంతో ఆ జట్టు 16.2 ఓవర్లలో 124 పరుగులకే చాపచుట్టేసింది. ఫుల్లర్, హెూవెల్ కూడా తలో వికెట్ తీశారు. ఎసెక్స్ ఇన్నింగ్స్‌లో కైల్ పెప్పర్ ఒక్కడే అర్ధ సెంచరీతో (51) రాణించాడు. రొస్సింగ్టన్ (18), వాల్టర్ (23) రెండంకెల స్కోర్లు చేయగలిగారు. డీన్ ఎల్గర్ 0, క్రిచ్లీ 4, అల్లీసన్ 0, బెన్‌కెన్‌స్టెయిన్ 6, హార్మర్ 2, స్నేటర్ 5, ఆమిర్ 3 పరుగులకు ఔటయ్యారు.

ఐపీఎల్ 2025లో అదరగొట్టిన బ్రెవిస్

ఐపీఎల్ 2025లో లేట్‌గా రంగప్రవేశం? చేసిన డెవాల్డ్ బ్రెవిస్ ఈ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లోనే తన తడాఖా చూపించాడు. ఈ మ్యాచ్‌లో అతను 180 స్ట్రయిక్‌రేట్‌తో రెండు హాఫ్ సెంచరీల సాయంతో 225 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో బ్రెవిస్ ఆడిన ఇన్నింగ్స్‌లు వచ్చే సీజన్‌లో సీఎస్‌కే ప్రయాణానికి జీవం పోశాయి. బ్రెవిస్‌ను ఈ సీజన్‌లో సీఎస్‌కే రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా తీసుకుంది. రూ.3 కోట్లకు సొంతం చేసుకుంది. ఈ సీజన్‌లో సీఎస్‌కే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా నిలిచింది.

# పంజాబ్‌కు గుడ్ న్యూస్.. ముంబైకి బ్యాడ్ న్యూస్?



ఐపీఎల్-2025లో క్వాలిఫయర్-2కు సమయం అసన్నమైంది. ఆదివారం సెకెండ్ క్వాలిఫయర్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లు తాడోపేడో తెల్చుకోనున్నాయి. ఈ కీలక మ్యాచ్‌కు పంజాబ్ కింగ్స్‌కు గుడ్ న్యూస్ అందింది. గాయం కారణంగా గత కొన్ని మ్యాచ్‌లకు దూరమైన యుజ్వేంద్ర చాహల్.. ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. దీంతో క్వాలిఫయర్-2కు చాహల్ అందుబాటులో ఉండనున్నాడని రేవ్‌స్పోర్ట్స్ తమ రిపోర్ట్‌లో పేర్కొంది. కాగా చాహల్ గాయం నుంచి కోలుకుపోవడం పంజాబ్‌కు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవాలి. ఎందుకంటే ఈ సీజన్‌లో చాహల్ పంజాబ్ జట్టుకు ప్రధాన స్పిన్నర్‌గా ఉన్నాడు. ఓ హ్యాటిక్ కూడా అతడి ఖాతాలో ఉంది. ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన చాహల్.. 9.56 ఏకానమితో 14 వికెట్లు పడగొట్టాడు.

చాహర్ డౌటే..

మరోవైపు ఈ మ్యాచ్‌కు కూడా ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ దీపక్ చాహర్ అందుబాటులో ఉండేది అనుమానమే. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న చాహర్.. ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించనట్లు తెలుస్తోంది. ఈ రైట్ ఆర్మ్ పేసర్ కోచింగ్ స్టాఫ్, కోచ్ మహేల జయవర్ధనేతో కలిసి ఫిట్‌నెస్ కసరత్తులు చేస్తున్నట్లు రేవ్‌స్పోర్ట్స్ తమ కథనంలో రాసుకొచ్చింది. కానీ అతడు ఇంకా కుంటుతున్నట్లు సదరు వెబ్‌సైట్ రాసుకొచ్చింది. ఒకవేళ ఈ మ్యాచ్‌కు చాహర్ దూరమైతే.. ం యువ పేసర్ అశ్వినీ కుమార్‌కు మరోసారి అవకాశం లభించనుంది.

తుది జట్లు(అంచనా)

పంజాబ్ కింగ్స్

ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాంష్ ఆర్య, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), నెహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, కైల్ జామీసన్, చాహల్

ముంబై ఇండియన్స్

రోహిత్ శర్మ, జానీ బెయిర్‌స్టో (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), నమన్ ధీర్, రాజ్ బావా, మిచెల్ సాంట్నర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా, రిచర్డ్ గ్లీసన్

# కరుణ్ డబుల్ సెంచరీ.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్-ఎ భారీ స్కోర్



కాంటర్‌బరీ వేదికగా ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న మొదటి అనధికారిక టెస్టులో భారత్ 'ఎ' జట్టు భారీ స్కోరు చేసింది. దేశవాళీల్లో నిలకడైన ప్రదర్శన కనబర్చి ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన కరుణ్ నాయర్ చక్కటి ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. కరుణ్ నాయర్ 281 బంతుల్లో 26 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 204 పరుగులు చేశాడు. ఓవర్‌నైట్ స్కోరు 409/3తో శనివారం రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 'ఎ' చివరకు 125.1 ఓవర్లలో 557 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురేల్ (120 బంతుల్లో 94బీ 11 ఫోర్లు, 1 సిక్స్) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టిన ఆంధ్రప్రదేశ్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి (7) విఫలమయ్యాడు. శార్దుల్ ఠాకూర్ (27), హర్ష్ దూబే (32), అన్షుల్ కంబోజ్ (23) తలా కొన్ని పరుగులు చేశారు. ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లలో జోష్ హాల్, జమాన్ అక్తర్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ లయన్స్ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 52 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసింది. టామ్ హైన్స్ (147 బంతుల్లో 103 నాటౌట్‌బీ 11 ఫోర్లు) అజేయ సెంచరీతో ఆకట్టుకోగా... మ్యాక్స్ హెూల్డెన్ (61 బంతుల్లో 64 నాటౌట్‌బీ 8 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. ఎమిలియో (46) ఫర్వాలేదనిపించాడు. బ్యాటింగ్‌లో సత్తాచాటిన భారత 'ఎ' ఆటగాళ్లు... బౌలింగ్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోవడంతో ఇంగ్లండ్ లయన్స్ ప్లేయర్లు స్వేచ్ఛగా పరుగులు రాబట్టారు. అన్షుల్ కంబోజ్, హర్ష్ దూబే చెరో వికెట్ పడగొట్టగా... ముకేశ్ కుమార్, హర్షిత్ రాణా భారీగా పరుగులు ఇచ్చుకున్నారు. బ్యాటింగ్‌లో ఆకట్టుకోలేకపోయిన నితీశ్ రెడ్డి బౌలింగ్‌లో 3 ఓవర్లే వేసి 27 పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు రోజుల ఈ పోరులో... చేతిలో 8 వికెట్లు ఉన్న ఇంగ్లండ్ లయన్స్ జట్టు భారత్ 'ఎ' స్కోరుకు ఇంకా 320 పరుగులు వెనుకబడి ఉంది. టామ్ హైన్స్, హెూల్డన్ క్రీజులో ఉన్నారు.

మూడో రోజు భారత బౌలర్లు ఎలాంటి ప్రభావం కనబరుస్తారో చూడాలి.

# తోటి క్రికెటర్ నుండి లీగల్ నోటీసులు అందుకున్న రావల్పిండి స్టార్ పేసర్! అలా చెయ్యకపోతే అధోగతే?

పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ ప్రస్తుతం ఒక లీగల్ ఇబ్బందుల్లో చిక్కుకున్నాడు. అతనిపై ప్రముఖ క్రికెట్ చరిత్రకారుడు, రచయిత, టెలివిజన్ వ్యక్తి డాక్టర్ నౌమాన్ నియాజ్ అప్రతిష్ట మరియు పరువు నష్టం కారణంగా లీగల్ నోటీసు పంపారు. నోటీసులో 14 రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే నష్టపరిహారం కూడా వసూలు చేయనున్నట్లు న్యాయవాది ప్రకటించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో షోయబ్ అక్తర్ తన పాత జట్టులో ఉండగా డాక్టర్ నౌమాన్ నియాజ్ గురించి చెప్పగా, అతన్ని "కిట్ మ్యాన్" అని విమర్శించాడు.

షోయబ్ తెలిపినట్టుగా, డాక్టర్ నియాజ్ పాకిస్తాన్ జట్టులో బ్యాగుల సామాను తీసుకెళ్లే బాధ్యత వహించిన వ్యక్తి మాత్రమే అయినట్లు పేర్కొన్నారు. అతను జట్టులో కోచ్‌లు, మేనేజర్ల పాత్రలను తక్కువగా ఆవిష్కరించినా, డాక్టర్ నియాజ్ తన పాత్ర పరిమితమని స్పష్టం చేశాడు. షోయబ్ అన్నారు, "జట్టులో అతను అదే చేసాడు, వేరే ఏమీ చేశాడని నాకు తెలియదు" అని.ఇవి గతంలో జరిగిన కొన్ని సంఘటనలే కాకుండా, షోయబ్ తన దేశం తరపున ఆడుతున్న సమయంలో డాక్టర్ నియాజ్ రెండు పర్యటనల్లో పాకిస్తాన్ జట్టుకు డేటా విశ్లేషకుడిగా సేవలందించిన సంగతి కూడా గుర్తు చేశారు. అయితే, ఇరువురి మధ్య ఘర్షణల చరిత్ర కూడా ఉంది. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వ సమయంలో ఒక చిన్న వివాదం తర్వాత డాక్టర్ నియాజ్ %ూుఐ%లో లైవ్ షో నుండి షోయబ్‌ను వెళ్లిపోవాలని కోరారు. ఈ సంఘటనపై ఒక మంత్రి జోక్యంతో షోయబ్ ఆ తరువాత డాక్టర్ నియాజ్‌కి క్షమాపణలు చెప్పినప్పటికీ, ఇప్పుడు లీగల్ నోటీసు పంపడముతో సంబంధాలు మరింత తీవ్రతకు చేరుకున్నాయి. ఈ లీగల్ నోటీసు షోయబ్ అక్తర్-డాక్టర్ నౌమాన్ నియాజ్ మధ్య ఉన్న పాత వివాదాలను మళ్లీ తెరలోకి తెస్తోంది.


క్రికెట్ రంగంలో ఆటగాళ్లు, కోచ్‌లు, ఇతర సిబ్బంది మధ్య తగాదాలు సాధారణం అయినప్పటికీ, ఇది పబ్లిక్ స్థాయికి రావడం విషాద కరం. షోయబ్ వంటి పాకి స్తాన్ క్రికెట్ లెజెండ్ వ్యక్తిగత అభిప్రాయాలు వేటికి తీసుకుని నిందించడం కంటే సంభాషణ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడమే ఉత్తమ మార్గం. ఈ ఘర్షణకు తగిన చట్టపరమైన పరిష్కారం దొరికితే పాకిస్తాన్ క్రికెట్ వర్గాలకు మంచి సంకేతంగా నిలవచ్చు.

అలాగే, ఈ వ్యవహారంలో ఇరువురి మధ్య మైత్రి పునరుద్ధరణకు వీలు కలిగితే, పాకిస్తాన్ క్రికెట్ పరిసరాల సంక్లిష్టతలు తగ్గి, ఆటపై ఎక్కువ దృష్టి పెట్టగలుగుతారు.

ఈ పరిణామం పాకిస్తాన్ క్రికెట్ వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది. షోయబ్ అక్తర్‌పై వచ్చిన లీగల్ నోటీసు అతని కెరీర్‌పై ప్రభావం చూపవచ్చని అనిపిస్తోంది. ఇక ముందు ఈ వ్యవహారం ఎలా పరిష్కారమవుతుందో చూడాలి.



# ఈ బౌలర్లు డేంజరస్ భయ్యో.. డెత్ ఓవర్లలో డాట్ బాల్స్ లిస్ట్ చూస్తే షాకే..



: ఐపీఎల్ అంటేనే పరుగుల సునామీ. బ్యాట్స్‌మెన్‌లు సిక్సులు, ఫోర్లతో విరుచుకుపడే ఈ లీగ్‌లో, డెత్ ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులు కట్టడి చేయడం బౌలర్లకు నిజమైన సవాల్. ఈ పరిస్థితుల్లో డాట్ బాల్స్ వేయడం అనేది బౌలర్ల నైపుణ్యానికి, ఒత్తిడిలో ప్రశాంతంగా ఉండే సామర్థ్యానికి నిదర్శనం. 18వ ఐపీఎల్ సీజన్ 2025లో డెత్ ఓవర్లలో అత్యధిక డాట్ బాల్స్ వేసి తమ జట్లకు కీలక విజయాలను అందించిన ఐదుగురు బౌలర్ల గురించి ఇప్పుడు చూద్దాం..

1. మతీషా పతిరానా (చెన్నై సూపర్ కింగ్స్): చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం, శ్రీలంక స్టార్ పేసర్ మతీషా పతిరానా డెత్ ఓవర్లలో తనదైన మార్క్ చూపించాడు. "స్లింగర్ మలింగ" గా పేరుగాంచిన పతిరానా, డెత్ ఓవర్లలో అత్యధిక డాట్ బాల్స్ (36) వేసి ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. అతని కచ్చితమైన యార్కర్లు, విభిన్నమైన బౌలింగ్ యాక్షన్ బ్యాట్స్‌మెన్‌లకు కొరకరాని కొయ్యగా మారాయి. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ, పరుగులు కట్టడి చేస్తూ %జూఖ% కు అండగా నిలిచాడు. అతను 9 వికెట్లు కూడా పడగొట్టాడు.

2. ప్రసిద్ధ్ కృష్ణ (గుజరాత్ టైటాన్స్): గుజరాత్ టైటాన్స్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ డెత్ ఓవర్లలో 34 డాట్ బాల్స్ వేసి రెండో స్థానంలో నిలిచాడు. తన వేగంతో, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ తో బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతని బౌలింగ్ జట్టుకు చాలా కీలకంగా మారింది. ప్రసిద్ధ్ కృష్ణ 11 వికెట్లు కూడా పడగొట్టాడు.

రోహిత్, కోహ్లీ బాటలోనే టీమిండియా యార్కర్ కింగ్..?

3. జస్ప్రీత్ బుమ్రా (ముంబై ఇండియన్స్): ప్రపంచంలోనే అత్యుత్తమ డెత్ ఓవర్ల బౌలర్‌గా పేరుగాంచిన జస్ప్రీత్ బుమ్రా, ఈ సీజన్‌లో కూడా తన స్థాయిని నిరూపించుకున్నాడు. డెత్ ఓవర్లలో 29 డాట్ బాల్స్‌తో అతను మూడో స్థానంలో ఉన్నాడు. అతని కచ్చితమైన యార్కర్లు, స్లో బాల్స్, బౌన్సర్లతో బ్యాట్స్‌మెన్‌లకు పరుగులు రాకుండా అడ్డుకున్నాడు. ముఖ్యంగా ఒత్తిడిలో బుమ్రా బౌలింగ్ ముంబై ఇండియన్స్‌కు ఎన్నో మ్యాచ్‌లను గెలిపించింది. అతను 6 వికెట్లు సాధించాడు.

4. హర్షల్ పటేల్ (పంజాబ్ కింగ్స్): 'పర్పుల్ పటేల్' గా పేరుగాంచిన హర్షల్ పటేల్ తన స్లో డెలివరీలతో, వేగంలో మార్పులతో బ్యాట్స్‌మెన్‌లను బోల్తా కొట్టించడంలో దిట్ట. ఈ ఐపీఎల్ సీజన్‌లో డెత్ ఓవర్లలో 28 డాట్ బాల్స్ వేసి నాలుగో స్థానంలో నిలిచాడు. పంజాబ్ కింగ్స్ కు కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ, పరుగులు నియంత్రించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. అతను 7 వికెట్లు పడగొట్టాడు.

5. నూర్ అహ్మద్ (చెన్నై సూపర్ కింగ్స్): చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్న యువ ఆఫ్ఘన్ స్పిన్నర్ నూర్ అహ్మద్, తన లెగ్ స్పిన్ తో బ్యాట్స్‌మెన్‌లను ముప్పు తిప్పలు పెట్టాడు. డెత్ ఓవర్లలో 27 డాట్ బాల్స్ వేసి ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. స్పిన్నర్ అయి ఉండి డెత్ ఓవర్లలో ఇంత కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడం విశేషం. అతను 5 వికెట్లు కూడా సాధించాడు. ఈ ఐదుగురు బౌలర్లు తమ అద్భుతమైన బౌలింగ్‌తో ఐపీఎల్ 2025 లో డెత్ ఓవర్లలో బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేసి, తమ జట్ల విజయాలకు కీలక పాత్ర పోషించారు. వీరి ప్రదర్శన డెత్ ఓవర్లలో బౌలింగ్ ప్రాముఖ్యతను మరోసారి చాటిచెప్పింది.

